డ నీరజములురా శివా॥ మా॥ ౮॥ తప్తకాంచనంబు మేనిగు ప్తయేమిరా - నీకాపురాలురా చెప్పజ్ఞప్తిలేవురా - కొన్ని సప్తతురగశకట వంశదీప్త కావరాయచ్యుత॥ మా॥ ౯॥ పంచబాణకేళి నీమదినెంచి చూడరా - నెలతకించదీర్చురా యాలకించినావురా - ముదితనంచితముగ పొంచెనంగుడొంచసాగరాహారీ॥ మా॥ ౧౦॥ రాజయద్దనపూడి సుబ్బారాయదాసురా - దివాన్జియానురా నీకీజాబువ్రాసెరా - మేఘతేజవాని కోర్కెలెల్లదీర్చగలవురా రామ॥ మా॥ ౧౧ సరి.

మధ్యమావతిరాగం - అటతాళం

కెందామరలోచనా నాథుడురాడా యెందేగనో చెప్పుమా యిాదివరాత్రిరో నందివాడనుపూగా మందూయున్నాడా యానందతానయూడు॥ కెం॥ ౧॥ అండాజావాహనుండే ఓసఖియా కోదండరాముడందురే కుండలీశ్వరశయనుడుండు పాల్కడలీ - యాఖండాలానుతుడు నాదండాకురాడాయె ॥ కెం॥ ౨॥ మచ్ఛావతారమెత్తి మున్నిటిలో చొచ్చిసోముఖుని మొత్తి - యిచ్ఛావిహారుడై పచ్ఛావిల్తునితండ్రి తెచ్చిశ్రుతులు నలువ కిచ్చియాడున్నాడ॥ కెం- ౩॥ కూర్మావతారమెత్తి మందరగిరి గోటలేవానెత్తి - ధర్మాపారుడుపాప ఖర్ములవధియించి నిర్మాల్యులగూడి నియతూడై యున్నాడా॥ కెం- ౪॥ భూదారుడై నాడటే కనకాక్షుని మోదీవధించేనటే - శ్రీదైతుడునారసింహారూపముదాల్చి మోదామూశోడా ప్రహ్లాదుని గాచేనా॥ కెం- ౫॥ యింద్రాసోదరుడౌనటే నూధవుడూ వూపేంద్రుడై యున్నాడటే - యింద్రాదులబ్రోవ యిలపాదత్రయము బా

లీంద్రుడు వేడినాడా చంద్రార్కనేత్రుడు॥ కెం- ౬॥ భార్గావ్రా
డై నాడటే - నొడయుల బాలదోర్గర్వము జేసితే - భర్గావాశి
ష్యుడౌ పంక్తిముఖునిద్రుంచి స్వర్గత్రయాములా తానర్గాఘుడై
నాడ॥ కెం- ౭॥ హలధారుడై నాడటే - సేనుగుఫ్రారీ హాలము
నాలాగేనటే - నీలవర్ణుడు పదార్వేలగోపికలాకు లోలుడౌట
కునందూ బాలుడై యున్నాడా॥ కెం- ౮॥ దబ్బారాగాదూవి
నూ యుద్దనపూడి సుబ్బారాయునిబ్రోచునూ - గబ్బినూను నేలే
కలికావతారుడు నిబ్బారంముగా నాడు నిలయాము జేరేను॥
కెం- ౯॥ సరికీర్తనలు ౨౫.

మధ్యమావతిరాగం - అటతాళం.

వల్లగాదనవే నెచ్చెలినేడు వల్లగాదనవే - అల్లపానికిధా
రా గొల్లంపూడి శ్రీవల్లాభుడైన యావరదగోపాలునింకో॥ వ-
౧॥ రేపూరమ్మనవే - కంచాతాటి కాపురంబనవే - పాపాడా
తానూం యీపగిదినల్లరి జేయ నోపలేనమ్మా నీనేవ్రాపాయము
నైన॥ వ- ౨॥ ముక్కితీననవే - సుమశరునిచే జక్కితినన వే -
చక్కానిసామికి యక్కారదీర్చనే దక్కితిననినీవు మక్కావచే
దెల్పి॥ వ- ౩॥ మగనాలననవే యీరవ్వాలు తగదునీకనవే -
మగవారకైనా యీజగతిలోపల పట్టాపగలే సరికల్పించనగు
బాలయగునాని॥ వ-౪॥ విజయానీమేటీ శ్రీమంతు మాయజ
మానికోటీ - సుజనుడెద్దనపూడి సుబ్బారాయునిబ్రోచే గజపా
లనానీకీ గజిబిజినలదానీ॥ వ-౫॥ సరి.

మధ్యమావతిరాగం - ఆదితాళం.

లక్ష్మీనరసింహాస్వామీ మాంపాలయలక్ష్మీ నరసింహా

స్వామీ - లక్ష్మీనరసింహా జాగ్రదాక్షాయాసురశిక్షాపక్షి వా
హానగరుడ యక్షాసురశేవితపాద॥ ల- ౧॥ ఆదిదేవుడవీవ్రా అ
డియేన్దాసుడా నేనూ మోదామూతోడా నన్నాదరించుమివేగ
॥ల-౨॥ మారాశతకోటి యాకారావారాధి గంభీరా నవనీత
చోరా శూరాపినావతారా॥ల- ౩॥ అన్నా నీసరిదైవము లేద
న్నా - యీరేడుజగములకన్నా - తండ్రీవిరామన్నా - నిన్ను
న్నగలనా॥ ల- ౪॥ బాయాకెద్దనపూడి సుబ్బారాయాదాసుని
పోషాదాయాకుడవు సింగరాయకొండనివసీత॥ ల ౫॥ సరి.

మధ్యమావతిరాగం - అటతాళం.

చేడెరోపోపోవే - ధరలోన నందివాడ వాసునిదేవేనే
డుచని కోదండరామునిజోడు నాకొనగూర్చితే యీవాడలోజ
నులెన్న భానువారసిరులిచ్చేనుగానీ॥ చే- ౧॥ కన్నెరోభావించ
వే - యెల్లపుడునీవా వెన్న చోరువినుతించవే - కిన్నెరాంగన
లందరును బహుమన్ననతో ప్రార్థించుచుండిరి - వన్నెకానిటుదె
స్తివా యిందువారసరులిచ్చేను గొబ్బున॥ చే- ౨॥ పంచసాయ
కుఘాకకు వృప్పరవీధినిమించు వెన్నెలకాకకు అంచకేకులకూక
కు రాయంచగమనరో తాళనేచావంచనిరు నొతారు దేకుజ
వారసరులిచ్చేను గ్రక్కున॥ చే- ౩॥ మందయానరో రాగదే -
వేగంబెచని గోవిందరాజునిదేగదే - సందుగొందులువెదకినీవా
సుందరాంగునితోడితెస్తివ - వందిమాగధులెన్నగా బుధవార
సరులిచ్చేను సరగున॥ చే- ౪॥ దూరమనియోచించకే సిరినా
యకునిగన భారమని భాషించకే - సారెసారెకు రామకృష్ణు
లచేరి వినుతులుజేసి యిపుడే - వారిజాక్షునిదెస్తివా గురువా

రసరులిచ్చేను దయతో॥ చే- ౫॥ జాగుసేయకరాగదే వేగంబెనీ వా భోగిశయనునిదేగదే - యోగభోగములెల్లదెలసిన భాగవ తతత్వార్ధపాడనని - వాగమరుతునిదె స్త్రీవా భృగువారసరులి చ్చేను దయగల॥ చే- ౬॥ కామజనకునిరమ్మనే పురుషోత్తము ని నాకామితార్ధములిమ్మనే - మామమామనుజేరి నివునాకా మమెల్లనుదెల్పి దయతోవామనునితోడితె స్త్రీవా శనివారసరు లిచ్చేను వేగమె॥ చే- ౭॥ వేయువిధములవేడవే వైకుంఠవాసు డుజేయు పాటలుబాడవే - బాగుకెద్దనపూడి సుబ్బారాయదా సునినేలుటకునై మాయవారినిదె స్త్రీవా బహుమానధనమిచ్చే ను సామికి॥ చే- ౮॥ సరి.

ఆనందభైరవిరాగం - ఆదితాళం.

అయ్యారామయ్యా రావయ్యా పోషించుటకునై యి య్యాడానునా మొరాలించిరక్షించుటకునై॥ అ- ౧॥ జానార్ద నపురములోన జనులూని శేవజేసిరి జనార్దనుడవునీవు జాగుసే యకవేగ॥ అ- ౨॥ రాజాధిరాజవనుచు రంజిల్లివేడినాను నేజే యువిన్నపములు భూజానములకొరకు॥ అ- ౩॥ మనవీనోటీసు లోకి మన్నించితెచ్చేదొరవు గనుకానిక్ప్రార్థించెద జనకాజ మనోహర॥ అ- ౪॥ వారివీరినివేడిన నోరునొచ్చునుగాని కోరిక లిచ్చువారు లేరూనీకన్న యితరులు॥ అ- ౫॥ నేరాకచేసినఘో రపాతకములు పారాదోలుము మీపాదారవిందములే నమ్మితి॥ అ- ౬॥ సామాజవరమడవానీ వేమారువేడితిదశరథ రామార ణరంగభీమ సోమాశేఖరవినుత॥ అ- ౭॥ అభయహస్తములి చ్చి ఆదారించుటకుగాను శబరీదెచ్చినపండ్లు చవిచూచినట్టిద

యను॥ అ- ౮॥ కామాజానకపారం ధామకోదండపాణి దామోదరామమ్ముల దరిజేర్చెభారమునీదే॥ అ- ౯॥ పాపాకర్మ్ముల కెల్ల వరమిచ్చుదాతవునీవు గోపెమ్మయొగ్గుబాల్ గ్రోలిన కరుణచేత॥ అ- ౧౦॥ కాంచానాంబరమా కన్నులకర్వాదీర పాంచాలికూర సాపడీనదయామతి॥ అ- ౧౧॥ పన్నాగశయనాయపన్నారక్షక నీకన్న యధికులు లేరన్నామ ముగన్నతండ్రి॥అ॥౧౨ శక్రాదిదేవతల నావక్రాతబ్రోచుసట్టి చక్రాముగలదుగా భూచక్రాముపాలించుటకు॥ అ- ౧౩॥ వందనమయ్యా ముని బృందారకార్చిత నందానందనమమ్మానందింప జేయుటకునై॥ అ॥౧౪ కుందారదనముచి కుందావరద గోవిందాదయానిధే మందారగిరిధర॥ అ- ౧౫॥ బ్రహ్మజానకపర బ్రహ్మపూజితనావ బ్రహ్మలవినుత పరబ్రహ్మస్వరూపుడ॥ అ- ౧౬॥ తాతాలతాతవీవె దాతాలదాతవీవె భూతాలనాథుడ పంచభూతస్వరూపుడవీవె॥ అ- ౧౭॥ మామాకుమామ చందమామాకుబావవీవె కామారిమిత్రుడవీవె కంసల్యపుత్రుడవీవె॥ అ- ౧౮॥ పంకాజలోచనామ శంకాలుమాన్పిదయతో పొంకాముతోడ నకలంక మార్గముచూప॥ అ- ౧౯॥ మంగాళమయ్యదేవ గంగాజానకనీకు మంగాళమిచ్చిమమ్మ మంగాళప్రదులనుజేయ॥ అ- ౨౦॥ సుమతీయద్దనపూడి సుబ్బారాయునిచేత అమితాపూజాలుగొన సీతమ్మానుగూడుకొని॥ అ- ౨౧॥ సరి.

ఆనందభైరవిరాగం - అటతాళం.

వీరరాఘవులానే వీరవైద్యులుండ వేరేవైద్యులేలనే- ఓమనసా - సారామైనరామస్వామి ఔషధముచే బారదోల

వచ్చు భవరోగములనెల్ల॥ పి- ౧॥ మూలాముదెలియాని మూలజాతినీ కేలసంభవమాయెనే ఓమనసా - మూలాగానేలనే మూలీకలెందుకే మేలెసమకూరు వనమాలీని ప్రార్థించు॥ పి॥ పంచేంద్రియంబులు వంచానచేతనిక చంచలింపగజేసెనే ఓమనసా - మంచీగానడచీన సంచీతఫలములు పొంచిమించిసాధించకమానవు॥ పి- ౩॥ భాషాబొంకాయెనా శేషాజనములాకు ఓషదుల్పనిసేయునా ఓమనసా - దోషయుక్తులతోటి రోషమెందుకునీకు శేషావతారుని పోషించుమనివేడు॥ పి- ౪॥ కందానికొందారు బొందానికొందారు మందూలుజెప్పిరటె ఓమనసా - బొందికోసముజాలి నొందాగనేల గోవిందునిపాదారవిందముల్ నెరనమ్ము॥ పి- ౫॥ దేహాముకొరకునై లేహాముదిననీకూ మోహామెటులబుట్టెనే ఓమనసా - వ్యూహాపోహాలుండియూరకుండగనేల పాహిరామాయన్న పాపాము లణగించు॥ పి - ౬॥ దశవిధేంద్రియములూ వశముగావనినీవు విసుకుజెందగనేలనే ఓమనసా - దశరాధతనయూనీ నసమానశౌర్యాని యశముకీర్తన శేయ సశియానిదేహాము॥ పి- ౭॥ కరిరాజునేలీన సరసిజాక్షునీవు కలలోనమరువకువే ఓమనసా - సిరినాయకుండతడు సిరిసంపదలనిచ్చు ధరలోతిరువళ్లూరి పురమూనసెలకొన్న॥ పి- ౮॥ సుమతీయద్దనపూడి సుబ్బారాయునిమేను చూచి రక్షించూమనవే ఓమనసా - అమవసలుజేసీతి అడియూరమేసితి అయ్యానమ్మితినంటె కుయ్యాలించునట్టి॥ పి- ౯॥ సరి ౩౧.

ఆనందభైరవిరాగం - అటతాళం.

నమ్మితీ నిన్నేనమ్మితీ నాంచారమ్మ తల్లీ నమ్మితీ నిన్నే

నమ్మితీ - ననుగన్నతల్లి నమ్మితీ నిన్నేనమ్మితీ - నమ్మితీయీదే
హామూ నీకమ్మితీపోషించుటకు నీసమ్మతిని మాయయ్యపద
ములు నెమ్మదినిబంధింతుననిశము॥ న- ౧॥ సత్యమూ నీకీర్తిశాధ
రసాహిత్యమూ - నిత్యముసజ్జనులతో సాంగత్యము నిర్మలుని
సేయగ నిత్యమునినుదలచితే బ్రహ్మత్యమైన పారిపోవును॥ న॥
ఆగమూ కీర్తించుటేనియోగ్యమూ - రాగమునీసేవకుల సం
యోగమునీభక్తులతో యనురాగముసాయించిమిక్కిలి భోగ
ములుసమకూర్చుజననీ॥ న- ౩॥ సారమూ రక్షించనీదే భార
మూ - కోరముయితరులను వైద్యుల దూరముయీబొందికో
రకై మీరముమీయాజ్ఞ నమ్మికొన్నారము సతతంబు జననీ॥
న- ౪॥ అందమూ నీకథలు బ్రహ్మనందమూ - విందుమూ నీ
యశముచెవుల గందుముకనులారమిమ్ముల అందుముయీనో
టిచే గైకొందుము కైవల్యపదవులు॥ న- ౫॥ కాయమూ కో
సరముకై మీసాయమూ - శ్రేయముగల్గుటకు మిగులనుపా
యము యాదాయమూ ఫలసాయమూ మాకిచ్చుటే బహు
న్యాయము ననుగన్నతల్లీ॥ న- ౬॥ అంటినీ మీకొలువులోనే
నుంటినీ - వింటినీమీధర్మములు కనుగొంటిని మీవ్రతములను
గైకొంటినీబహుభద్రముతో నావంటినీపోషించుజననీ॥ న- ౭॥
గుట్టుగా నన్నేలకుంటే రట్టుగా - బెట్టుగాయభిలాషనివునా ప
ట్టుగావలెననుచుమ్రొక్కెద ఘట్టిగాకృపజూడకుంటే వట్టుగా
ననుగన్నతల్లీ॥ న- ౮॥ అమ్మగా బంగారుపుత్తడి బొమ్మగా -
యిమ్ముగాసుబ్బరాయదాసుడు నమ్మెగా నీపదము లారోగ్య
మ్ముగా కోరినదినిను శీఘ్రమ్ముగా దయసేయుజననీ॥ న- సరి౩౨.

మధ్యమావతిరాగం - అటతాళం.

మొదటికులములోనబుట్టి మోసపోతివేమిరా జీవా - సదయుడైనరామ చంద్రులస్మరణ జేసి బ్రతుకరాజీవా॥ మొ॥౧ యీషణత్రయములచేత యీడువబడితివేమిరా జీవా - శేష శయనుసేవజేసి దోషములహరియించరా జీవా॥ మొ- ౨॥ ఎన్నిజన్మములెత్తినావో ఏర్పరించిచూడరా జీవా - కన్నతండ్రి యైనరాముని కరుణసంపాదించరా జీవా॥ మొ- ౩॥ తాతతా తతాతయనుచు దాతజనకుని వేడరాజీవా - పాతకంబులణచునట్టి సీతరాములబాడరాజీవా॥ మొ- ౪॥ వేయుమాటలేలకృష్ణుని వేయువిధముల వేడరాజీవా - బాయకెద్దనపూడి సుబ్బారాయదాసునిసాకరా॥ మొ- ౫॥ సరి.

ఆనందభైరవిరాగం - ఏకతాళం.

అమ్మానాంచారమ్మా అయ్యాతో జెప్పుమీ నమ్మా నదాసుడానీ - సమ్మతిగానభయ మిమ్మాని వేగమె సదయూనితో జెప్పుమీ ఓజననీ॥ అ- ౧॥ కాళ్లునొప్పులాని వేళ్లునొప్పులాని కన్నయ్యతో జెప్పుమీ - గోళ్ళుపుప్పిమాన్పి కోరికలిమ్మాని గోవిందూనితో జెప్పుమీ ఓజననీ॥ అ- ౨॥ ఆయుర్వేదజ్ఞుల నందారివిడచిమి మ్మాశ్రయించెనానుమీ - సాయుజ్యమిచ్చినా సాంమ్రాజ్యమిచ్చిన సత్కీర్తి మీకానుమీ ఓజననీ॥అ॥ పగలురేయిమిమ్మె ప్రస్తుతించెనాని పరమాత్మునితో జెప్పుమీ నగధరుడైనాయా జగదేకవీరునితో నాకష్టములుజెప్పుమీ ఓజననీ॥ ఆ- ౪॥ సుమతియద్దనపూడి సుబ్బారాయుడు మీకు సు

తుడానీ ప్రార్థించుమీ - అమవసలు జేసిన అడియార మేసిన ఆ నందుడని జెప్పుమీ ఓజననీ॥ అ- ౫॥ సరి.

ముఖారిరాగం - ఏకతాళం.

యేమయా శంభులింగయా - శరణన్న కావ వేమయా శంభులింగయా - యేమయా శంభులింగసామి నామొరాలకిం చవేమి భక్తి సేయగలను నీమమెరుగని పామరుడను॥ యే- ౧॥ పగలు రేయి సన్నుతించెదా ఓంకారరూప నిగమవినుత నిన్గణించెద - సగము మేను గౌరికిచ్చి సిగను గంగను ధరించి జగములెల్ల నేలుచున్న మొగలిరాజపురనివాస॥ యే- ౨॥ సంతతంబుస్మరణ సల్పెదా భయభక్తి చే నిన్నంతరంగమూన నిల్పెదా - చెంత జేరి వేడితినా చింతలెల్ల బాపుమనుచు కంతుగురుని సన్నుత దాయాంతరంగ దేవదేవ॥ యే- ౩॥ సాక్షిగణపతి గన్నదేవరా ధర్మార్థకామ మోక్షములిమ్ము రాజశేఖరా - యీక్షణమున సత్కృపాకటాక్షముంచి బ్రోవుకుజన శిక్షసుజనరక్షవిశాలాక్షి ప్రాణనాయకుడవు॥ యే- ౪॥ సిరులొసంగుమాని సన్నుతా కలనైననీదు చరణయుగ్మమును దలంచెదా - సురచిరముగ యద్దనపూడి సుబ్బారాయదాసునకును వరములిచ్చు దాతవీవె పురహరా మహానుభావ॥ యే- ౫॥ సరి.

మధ్యమావతిరాగం - ఆదితాళం.

నందీవాహనుడై వచ్చెనమ్మా కైలాసవాసుడు నందీవాహనుడై వచ్చెనమ్మా - నందివాడ పురమందునిలచి బాలేందుమౌళి యానందయీశ్వరుడు॥ నం- ౧॥ చక్రీన్భూపాణూడం దూరమ్మా త్రీయంబాకూనీ చక్రీవినాతూడందూరమ్మా - చ

క్రబాణుతో చక్రిబాణు భూచక్రమెల్ల నిర్వక్రత నేలగ॥ నం - ౨॥
బ్రహ్మనూనూడేయందూరమ్మా త్రిపురాసుర వైరిని బ్రహ్మ
జానకూడందూరమ్మా - బ్రహ్మలనుతుడొక బ్రహ్మపూజితు
డు బ్రహ్మలకునుపర బ్రహ్మముతానై॥ నం- ౩॥ రామానా
మూడే తానౌనమ్మా యేవేళనుగారికి రామానామామే దెల్పు
నమ్మా - రామరామయను కామితజనులకు కామహరుడుశివ
రాముడుప్రాపై॥ నం- ౪॥ అబ్బాలమ్మాలా యెరుగాడమ్మా
హరుడెద్దనపూడి సుబ్బారాయుని బ్రోచుటకమ్మా - కబ్బము
గొనియా మబ్బువాహనుడు గొబ్బునతోరా గబ్బివేగుడై॥ నం॥
సరి ౩౬,

మధ్యమావతిరాగం - ఆదితాళం.

మానసమారజితాద్రికేగుమా యచ్చాటమహాసేనా జ
నకూనిగనుమా - వందానామానీనూ నాశారాదికొరుగుమా
హారహారాయనుచూ గానామూచేసీవేడుమా - దానవులకు వ
రదానదాతయని మానవసుజనుల మన్నించుటవిని - కానన
క్యము కష్టజనులకని నేనెనీవుయని నీవెనేనుయని - భానుసో
మనిరుపాపచక్షుడని దీనజనములకు దిక్కునీవెయని - భూనభం
బులకు భూపతివీవని ఓనమశివయని ఓంకారాయని॥ మా- ౧॥
భామామస్తాకాయనుమా - యటుగాక వేరొకభామార్ధాశా
రీరానుమా - నీమామూచేశివ భీమాకాపర్దీయానుమా శ్రీ
కైలాసధామాదా సార్చితానుమా - సామజాసురుని సంహా
రించెనని కామితఫలదుని కామశత్రుడని పాములరేనికి పరమ
మిత్రుడని తామసగుణుడని తపసీశ్వరుడని రామనామయని నా

మనవినుమని వామనపూజిత వామదేవయని సోమనాముడని సోమధరుండని ధీమతివై నెదదిగులుమానుకొని॥ మా- ౨॥ శ్రీ పాతేచెలిమికాడట బ్రహ్మాదివేల్పుల కాపాడేకలిమీ లేదటా - వ్యాసాదిమునులకు దాపైనాకల్పతరువాటా - మార్కండ మానికి ప్రాపైరక్షించినాడటా - కోపముగలదట కోపరహితు డట - పాపహరుండట పరమపురుషుడట - తాపసివేష ప్రతా పరుద్రుడట గోపతిగమనుడు మాపతితానట - దీపవతాంతర దీప్తరూపుడట - చాపముస్వర్ణాచలమేనానట - నాపద్బంధు వు వాక్పతిప్రియుడట లోపలిభవనములోననుంటునట॥ మా-3॥ ఫాలాలోచానూడౌనాటా శరణన్నా వారిని పాలించేబిరుదు న్నాదటా - లెక్కించపారానిలీలాలూగాలాసామోగా - శివశం భో యీశగఫాలీనామాంకితుండటా - శూలియనగ పరశుభ ములిచ్చునట - నీలగళుడు పులితోలుదాల్చునట డాలుత్రిశూ లముకేలబూనునట - కాలహరుండట కాలకర్తయటశీలము తో జేజేలుగొలుతురట బాలశశిని తలపైనిదాల్చునట వాల ముగల కపిబాలజనకుడట చేలముగలకు సుచేలములేదట॥ మా- ౪॥ ఏడాజూచినాగలడాటా శంకరుడూ నందివాడాలో కొచ్చిన్నాడటా - ఆనందయీశుడు వేడతే విడువాలేడటా - నీ కేమికొదువిక చూడూపరిశోధనగానటా - జాడదెలియహరి చాలిచాలడట మూడుపురంబులు పాడుజేసెనట - బూడిద బూసెటి భూసురహితుడట - చేడియలిద్దరు గూడియుందురట ఆడిపాడి కొనియాడుచుందురట - యీడుతనకు య్యేవాడనుతే

రట - వీడకయద్దనపూడి సుబ్బారాయుతోడను ముచ్చటలాడు
చుండునట ॥మా- ౫॥ సరి. ౩౭.

ఆనందభైరవిరాగం - ఆదితాళం.

నందివాడాపురావాసానందా యీశా - నీకువందనా
మూశేషూమూనీవందితేశా॥ నం- ౧ ॥ నగజామానసపద్మా
భృంగానాగాభూషా-శివానిగమూచారాధారా సూరానిత్యపో
షా -సూనాశానాసూదానా నీకేనూదాసా - శూలీదానావారీ
వినకూడాయీశానావాసా ॥ సం- ౩ ॥ అంగాలింగాభేదారహితా
నంగాహారీనీదూసంగాతీగంటీనిగా భుజంగాధారీ॥ నం- ౪॥ శిష్ట
జానారక్షణా భువిదుష్టాహారణా - నాదూకష్టాలూదీర్చుమీ
వేగానిష్టాభారాణా॥ నం- ౫॥ సావాధానాభక్తుల మున్నాగా
వాలేదా - శంభోశేవాకూడానంటీనన్నూబ్రోవరాదా॥ నం-
౭॥ పాపాద్రివజ్రాయుధమూ నీపాదాశేవా - భావకూపారామీ
దుటకు మిక్కిలిదాపునావా॥ నం- ౮ ॥ పాతాకీభామూలాపాలి
టి పంచాననామూ - యూమూదూతాలానే జింకలకు శార్దూ
లనామూ॥ నం- ౯॥ రక్షించేభారామూనీదే రమ్మువేగా - జా
గ్రదక్షా కానిన్నేమర కాదలచినాగా ॥ నం- ౧౦ ॥ పంతామాన
న్నేలూటా కా నంతాలింగా - నీదూచెంతాజేరానివ్వావేదా
యాంతారంగా॥ నం- ౧౧॥ బాయకెద్దనపూడీ సుబ్బారాయా
దాసా - పోషాదాయూకూడావీవేనూ శితకాయాయీశా॥ నం
౧౨॥ సరి.

ఆనందభైరవి రాగం - అటతాళం.

ఒకసారి హరహరాయనవే - ఓమనసా ఓమనసా ఓమ

నసా ఓమనసా ఒకసారి హరహరాయనవే - నారకపాతీశే
యూ బాధలనొందలేవే॥ ఒ- ౧॥ అంగామ స్థిరమూసిరోసీ భా
వాభంగూడా యాత్మాలింగని శేవ జేసి - గంగాధరేశూనిడాసీ
యంతరంగామూలో దుష్టాసంగాతిబాసీ॥ ఒ- ౨॥ కామాదిరిపు
లాచేబడకా-పరభామాలాగోరి హాపరమూలాజెడకా - తామా
సారహితంపునడకా నిత్యానిమూము చే సీవానామంబులిడకా
ఓ- 3॥ సారామైనదిశంభూ శేవా - నిస్సారాసంసారాసాగరమీా
దనావా - భారామూలేసీద్రిత్రోవా దారిజేరదెల్పితి నీకునేరా
మాభావా॥ ఒ- ౪॥ పాపాద్వైత్యులకుత్రిశూలం - సిదూకోపా
మా నేటిజింకలశాదూలం - తాపాసామునిధక్తపాలం శూ
లీదాపూజేరులకూ మిక్కిలిధైర్యమూలం॥ ఒ- ౫॥ దారిద్ర్యా
టవిపెద్దాకత్తి దారిజేరినజ్ఞానాంధజాగంటవత్తి - క్రూరనారు
లకాడిసత్తిగా కాధారూణీకాలాదూతల పాలిమిత్తి॥ ఒ- ౬॥
దబ్బారాగాదూచేకొనవే - యద్దనపూడి సుబ్బారాయునిమా
ట సూటీగావినవే - తబ్బిబ్బులేలా గైకొనవే - సియబ్బాగిరీ
శునీయాత్మలోగనవే ॥ ఒ- ౭॥ సరి.

మధ్యమావతిరాగం - అటతాళం.

ఆనందయీాశ అమితప్రకాశనిగమూసారేశ సిలాగళేశా
॥ ౧ ॥ నేనూనీవాడ నెరనమ్మినాడ - నీవున్న పీడా నిలనందీవా
డ॥ ఆ- ౨॥ యీామహినీలేవా కామారీగావ ఓనామాశివనో
మహాదేవ॥ ఆ- 3॥ విత్తాధికూల మత్తారికాలవత్తి నీకేలమొత్తా
వదేల॥ ఆ- ౪॥ మాథావాసంగమమయంతరంగ మన్మాథాగొం
గమూంపాహిలింగ॥ ఆ- ౫॥ శ్రీశైలధామ శిరధరసోమ కర

కంఠనామ కరిదైత్యపామ॥ ఆ- ౬॥ శరణంటిదేవ కరుణించా లేవా - జగపతీవీవయఘుసింధునావ॥ ఆ- ౭॥ నిత్యామునీదు భుక్తీ చేదూ బోనామూగాదూ యీనామూలేదూ॥ ఆ- ౮॥ భూచక్రాభారభుజగేంద్రా హారా శరధిగంభీరసురలకాధార॥ ఆ- ౯॥ నీవున్న మాటనిజమైతె వీట దయలున్నచోట దయశేయుమూట॥ ఆ- ౧౦॥ పోషించుమంటి పూజింపుచుంటి పాదామూలంటినీ దాయగంటి॥ ఆ- ౧౧॥ నీకన్నా సామీ లేదూయీభూమి యనివిన్నానేమి శంభోనిష్కామి॥ ఆ- ౧౨॥ యద్దానాపూడి సుబ్బారాయూడీ కామ్యామూలీడేర్చేటి దాతానేడే॥ ఆ- ౧౩॥ సరి ౪౦.

రాగం - తాళం.

బాగుగయానందయీశుని భజనదొరికెనూ - మాకు యోగభోగములకు సదాత్యాగదొరికెనూ॥ బా- ౧॥ రేడులకును రేడు నందివాడధాముడూ - మమ్ము వీడనాడ కెపుడు నేలువాడె దేవుడూ॥ బా- ౨॥ మూడులోకములకునాది మూలనాముడూ - తొల్లిమూడుపురము లడచునట్టి మూర్తిభీముడూ॥ బా- ౩॥ గంగదేవిశిరముపైన గలిగియుండెనూ - మిత్తిగొంగ మేను సగముగౌరి గోరియుండెనూ॥ బా- ౪॥ పాపరహితునుదుటనీరు పాపయుండెనూ - నిత్యతాపసార్చితుండు భక్తప్రాపైయుండెనూ॥ బా- ౫॥ వేరెదైవములనుమేము వెదుకబోముకా - వేదసారుడైనహరుని శేవ మీరలేమికా॥ బా- ౬॥ సురచిరముగయద్దనపూడి సుబ్బారాయునీ - శేనలరసిసిరులొసంగుచుండుమాసహాయునీ॥ బా- ౭॥ సరి ౪౧.

ఆనందభైరవిరాగం - ఏకతాళం.

శరణుశారణు శరణూలక్ష్మీశ్వరా - శరణుశారణు శారణుశారణూ మహాదేవ శరణుశారణు శారణూ - శరణానీగిరిశానీ పరిపారీవిధమూలా యరలేకవేడెద మురహరానుత శివా॥ శ- ౧॥ వడకుగుబ్బలిరాచా వారికన్యకు పెండ్లి - కొడకావైనట్టి వోయుడురాజశేఖరా॥ శ- ౨॥ నాతీని శిరమూన ఖ్యాతిగా ధరియించి భూతిపైబూసిన పులిచెర్మధారీవీ॥ శ- ౩॥ శూలామూదక్షిణ కేలాధరించినా ఫాలాలోచనమాం పాలా నిత్యమునీవు॥ శ- ౪॥ ఆదీమధ్యముతూదా లేదూనిన్ననర్ నాదారించుమిసుప్రా సాదాదాయానిధే॥ శ- ౫॥ స్నానసంధ్యాద్యానుష్టానాకర్మలుశాయా - లేనూవీడకనీదూ ధ్యానామూ జేసేదా॥ శ- ౬॥ తీర్థయాత్రలచేత సార్థతగనకనీ ప్రార్థనా జేసీకృతార్థూడానయ్యేదా॥ శ- ౭॥ సాకల్యాడై విత్తములేకదానము శేయ లేకాపోయినగానీ చేకోనగలవీవూ॥ శ- ౮॥ తపముశాయనివారి కపవర్గామిచ్చేదా వపరాధమెంచాకా కృపదాలంచుమిదేవ॥ శ- ౯॥ ధరధారాధరనీదు మరుగుజొచ్చితినన్ను కరుణించావయ్యావో హరహరాహరనీవూ॥ శ- ౧౦॥ కవిజీవులకుమేటి కవితావునీవూనా భవముబాపవయ్య శివశివాశివనీవు॥ శ- ౧౧॥ లక్ష్మీయుక్తమైన లక్ష్మీపురమునందు లక్షణావంతూడ లక్ష్మీశ్వరనీవూ॥ శ- ౧౨॥ వేడినాయద్దన పూడిసుబ్బారాయుని వీడానాడకను కాపాడేదాతవు నీవు॥ శ- ౧౩॥ సరి ౪౨.

ఆనందభైరవిరాగం - అటతాళం.

కరిదానవులకూ కేసరియైన ధరకాపవరవాసుని వేడెదా
తిరముతోడుత కాపఁడ్రి శాయీశాయా నేవరభక్తులను బ్రోచె
కరిచర్మధారీవి॥ క- ౧॥ త్రిపురాసురలచే యాత్రిదశులును నె
గలా - తానపుడీరారథమూనగా రథముకుసోమాతపనచక్ర
ము - వాణీశూడేవిపులాసారథివేషిగా దానవరీపుండపుడే బా
ణంబాయెగా - కోపముగా కపటమూరథమెక్కి దుష్టులకాలు
ప్రోలికిబనిచి శిష్టులకృపనుజూచిన శంకరుని నాకుశ్రీలోపలఁ
ల్పి సరగున॥ క- ౨॥ సురలాసురలు సింధుదరువాగానటముం
దు గరళాముజనియించెనా - దేవతలెల్ల హరహరాయనివేఁ
నాపార్వతితోడ కొలువుండి నా - వేల్పులను నాదర
మునదయజూచినహస్తమునా - యెదురుగాలంఖ్యంచి బొజ్జను
యెల్లజగములువున్నవని యాగరళమేతన కంఠమాలగగట్టి దిః
జులకరుణనేలిన॥ క- 3॥ బలినూను సంగీతబలముజూపినవాఁ
వలయువారములిచ్చినా - శోణాలాయకొలువుగొలచియుండి
న బాణుండాజివలసి ప్రార్ధనజేసిన - కంసారాతికలహముసకు
వచ్చినా - విష్ణునితోకలసి యుద్ధముజేసిదానవకులుని బాహు
లుద్రుంచువేళను హలధరానుజువేడి బాణునిహస్తములు నా
ల్గుంచిబ్రోచిన॥ క- ర॥ ఉడురాజమౌళీయో మృడమ్రుడయన
చు తన్నడనేడనుతిజేసినా వారలకోర్కెలెడలేకదయచేసి నా
నొడయులమేటీ నొడయూడై పాలించినా - అంబరమేకజడగా
ను ధరియించినా యీశ్వరునీ - జాడగన్గొనదలచి యద్దనపు

డి సుబ్బారాయదాసుకు వేడికొనగావరములొసగెడి వెన్నచో రునివినుతునుగ్రుని॥ క- సరి.

ముఖారిరాగం - ఏకతాళం.

హస్తిచర్మధరప్రశస్తపట్టణ కాళహస్తి యీశ్వరప్రో వుమీ సన్నిధికివస్తి శంకరకావుమీ॥ హ- ౧॥ గోపురప్రాకా ర గొప్పలుగణింపంగ పాప రేనికితరంబా - దుష్కర్మపావుడ నువశంబా॥ హ- ౨॥ స్వర్ణముఖీతీరంబు స్వర్ణమాల్యధరంబు స్వర్ణాచలంబెవిల్లు దైత్యులకు కర్ణహృత్పద్మముల్లూ॥ హ- జ్ఞానప్రసూనాంబజ్ఞానంబుచేత ప్రసూనములపూజించగా - పా నియ్యమాని నీప్రార్థించగా॥ హ- ౪॥ పెద్దకొమరుకు వేల్పు పె ద్దలతోగూడుకొని పేరోలగంబుసేయా - శేనానివద్దికతో శే వశేయా॥ హ- ౫॥ సనకాదిమునివరుల్ మనములలరగ వేద స మితిప్రార్థించి వేడా - రంభాదివనితలును నాట్యమూడా॥ హ-౬॥ రాజాధిరాజవని రాజులందరుగూడి రంజిలుచునుతి శేయగా - యానాగరాజుభూషణమాయెగా॥ హ- ౭॥ కైలాసమెక్కడో కనరానియుద్ధరును కైలాసమిదినిజంబూ - దైవశిల్పాచార్య నిర్మితంబూ॥ హ- ౮॥ సుమతియద్దనపూడి సుబ్బారాయాఖ్యు డను సుకవి నేప్రోవుమంటీ - కన్నప్పసుజనులను గూడియుంటీ॥ హ- ౯॥ సరి ౪౪.

మధ్యమావతిరాగం - ఆదితాళం.

సాంబాశివపూజలు జేతామా ప్రొభక్తులార సాంబాశి వపూజలు జేతామా - శంబరారిరిపుసన్నిధ జేరి మనంబులోపల ను నమఃశివాయని॥ సాం- ౧॥ శరణూశరణనుచూ వేడుదమా

యేవేళమనము హరహరాయెనుచుపాడుదమూ - ధరలోపల పెదయెరుకపాటిపుర మరసిగిరిజపతి కోవెలకేగియు॥ సాం- ౨॥ ముందూఆవాహనజేతామా ఆసనమూపాద్యము యిందూధరు నాకూయొసగుదమా - నాదివాహనా నర్ఘ్యమనుచు మన మందరమూయానందముతోడను॥ సాం- ౩॥ యజ్ఞేశాయాచమ్యందామా అభిషేకమువస్త్రము యజ్ఞోపవీతంబిడుదామా- సుజ్ఞానులమై సుగంధములదియు ప్రజ్ఞతోడుతను షమిడిపుష్పములి॥ సాం-౪॥ ప్రాపూనినాసికోలతానూ భాత్యేయానీ దాపూజేరుటకేవలతామా - ధూపదీపనైవేద్య విడియములు నైపుణతోనిడినమోనమోయని॥ సాం- ౫॥ సామీయుద్వాసనయందామా శ్రీరామలింగ మేమునిూవారమందామా - శామితార్థములు వేమరువేడియు నీమముతోడను సోమధరాయని॥ సాం। చూడాశివభక్తుడైనట్టి విజ్ఞానియద్దనపూడి వంశాజుండైనట్టి - యెడబాయకసుబ్బరాయధాసుని వడిగబ్రోవుమని తడయకవేగమె॥ సాం- ౭॥ సరి ౪౫.

ఆనందభైరవిరాగం - అటతాళం.

దుర్గామల్లేశ్వరస్వామీ శూలీ భర్గాదాసునిబ్రోవవేమీ - స్వర్గాధిపతులైన నర్గాళామునగనీదూ మార్గామూగనలేరే దోర్గర్వాయుతుడా నా - దుర్గుణంబులుయెన్నకను నీదగ్గిరనునన్నుంచుకొని యపవర్గములు విడదెల్పుమిందుకు యొగ్గులేటికి గర్గపూజిత॥ దు- ౧॥ ప్రాపూనీవనినమ్మినానూ తరిగోపాలాపురవాసా నేనూ - నీపాదాభజనచే పాపార్ణావముదాటి దాపూజేరెదనాకీ యాపాదాలేటికి - కోప

మానన్నేలుటకు నాపాపమాదయరాని హేతువు - పాపభూష
ణదెల్పవే సురతాపసార్చిత గోపశంకర దు- ౨॥ మున్నా భక్తు
లబ్రోవలేదా - యీశానిన్నే నమ్మితి సాదారాదా మన్నానా
తో వేయూగన్నూలవాడాదీయున్న సురలుకావుల్ కన్నుల
జూచీయూ - మన్నిదొరలై యుండిరనగా కర్ణములనేవిన్న వా
ర్తల యెన్నెదనునా పన్నుడనునీవెన్నటికి కరుణింతువో శివ॥
దు- ౩॥ దానాధర్మముచాయా లేనూ యానుష్టానకర్మలశాయా
లేనూ - మానాసామందు నీధ్యానామూ శేయా కా మానా
మాహేశా యీశానానీవాసూడా - భానుహిమకరయగ్నిలో
చన సూనసూన శరరిపుభృంగివాహనబాన వాంతకమిత్రయని
ప్రతమూనిసన్నుతి శేతు పశుపతి॥ దు- ౪॥ గాయా కాయను
రక్తి లేదూ నీశేవశేయక ముక్తి రాదూ - కాయూమొల్లనునీకే
ఖాయూపారచి పంచశాయావులకును దుర్మాయాదేలియజేశా
శ్రేయుశెద్దనపూడి సుబ్బారాయదాసుని మానసంబున బాయ
కను వసియించు మీాసితకాయభూతేశాయ జగపతి॥ దు- ౫॥
సరి ౪౬.

నాదనామక్రియరాగం . ఏకతాళం.

పాతకులలో మొదటి పాతకుడనన్ను నీవేతీరుబ్రోచెదవో
రామా రాతినాతిగజేసి భూతలంబునను ప్రఖ్యాతిగాంచితివి
శ్రీరామా॥ పా_౧॥ కావుకావుమటన్న కాకాసురునితో ల్లి కా
చినావసివింటిరామా శేవకులశేవకుడ శేవజేసెదనీవు కావవే
నన్ను శ్రీరామా ॥ ౨ ॥ ఆదరించుమినన్ను అడియేద్దాసుడను
వాదభేదములేక రామా - మోదమలరగసిదు పాదశేవయొ

సంగుమోదయానిధివి శ్రీరామా॥ ౩॥ శరణన్న నావిభీషణుని
పోషించితివి కరుణారసముజిలుక రామాశరణంటె కావవే పర
మపావనుడ నీమరుగుజొచ్చితిని శ్రీరామా ॥ ౪ ॥ సుమతి య
ద్దనపూడి సుబ్బరాయదాసుడనుచూడుమీ నావంకరామా శ్ర
మనివారణజేసి సౌఖ్యసంపదలిచ్చి చేపట్టునన్ను శ్రీరామా
॥ ౫ ॥ సరి.

మంగళహారతులు.

ఆనందభైరవిరాగం - ఏకతాళం.

శ్రీమంతురాణికిని శృంగారవేణికిని కామయ్యతల్లికిని కళ్యాణికీ కోమలశరీరికిని సోమునిసహోదరికి రామాశిరోమణికి రంగనాయికీ ॥ జయమంగళం నిత్యశుభమంగళం ॥ నిత్యకళ్యాణికిని నిర్వికారికిలోక సత్యసంధాయికిని స్వాతంత్రికీ - నిత్యస్వరూపికిని నిత్యయౌవనికిని తత్వాసినికి నమరముత్తైదకూ॥ జ- ౨॥ సౌభాగ్యలక్ష్మికిని సావిత్రిసెచ్చెలికి యిభరాజపోషకుని యిల్లాలికీ - త్రిభువనానందినికి తిపరమ్మశేవనికి అభయదానములిచ్చు అమ్మమ్మకూ ॥జయ- ౩॥ రాజరాజార్చనికి రాజీవలోచనికి రాజరాజేశ్వరికి రత్నాంగికీ రాజత్కృపానిధికి రాజ్యలక్ష్మికి సింధురాజపుత్రికి భోజరాజనుతకూ॥ జ_ ౪॥ ఆనందరూపిణికి అమితప్రకాశినికి జ్ఞానబోధికి సచ్చిదానందికీ సానందమానసికి సాంద్రకరుణానిధికి దానకంకణ ధారితాతమ్మకూ ॥ జ- ౫॥ అమరాద్రివాసినికి అమరేంద్రసన్నుతికి కమలాలయకునన్ను గన్నతల్లికి సుమతియద్దనపూడి సుబ్బరాయదాసునికి అమితసంపదలిచ్చు ఆదెమ్మకూ॥ జయ- సరి.

అంగానామణిదేవ గంగానవతి యాగంగాధరుని రాణి కామేశ్వరీ - శృంగారభూషిణి సంగీతభాషిణి భృంగిశేవని రా ...లింగా చరణని ॥ జయమంగళా ఆద్యాదేవి ఓజననిమంగళం- ౧ ॥ ముగురూమూర్తులాకు మూలాంశక్తివిసిప్పి నగరాజ సుత యర్ధనారీశ్వరీ - యుగములానాటిమ్మ సుగుణీ మాంపెద్దమ్మ - జగదేకమాతా నిజరలోకశేవితా మంగళం ॥అం- ౨॥ సర్వమంత్రశక్తి సర్వయంత్రశక్తి సర్వతంత్రశక్తి సర్వేశ్వరీ సర్వాసాధానిసర్వాలోకాధారి సర్వామంగళదాయ పాన్న ప్రియాదేవీ॥ అం- ౩॥ పంచాక్షరీమంత్ర పఠనజేసెడితల్లి పంచ భూతేశ్వరీ పంచాననీకంచి కామాక్షివి కాశీవిశాలక్షీనాచీ తామధురమీనాక్షివి నివేజననీ॥ మం- ౪॥ యేడాజూచినగిలవు మాడులోకములా నీజాడాదెలిసినవాడే సంపన్నుడూ - వేడీనాయిద్దనవ్వాడి సుబ్బారాయునివీడనాడక దాయాజూడూ మహేశ్వరీ॥ మం- ౫.

ఆనందభైరవిరాగం - ఏకతాళం.

దుర్గానీకుమంగళం కనకదుర్గా నీకుమంగళం దుర్గాసుర పూరిమార్గా మందిరస్వర్గాసుర శేవ్య భర్గావాంపాహిదుర్గానీ ॥మం- ౧॥ రక్షీదేవతాపక్షీ సరసీరుహాక్షీ కంచికామాక్షీ యెల్లపుడు॥ దు- ౨॥ వేణీఘనమృదుపాణీ ఫ్రామంజువాణీ పరళీ వరాణీ మముగన్న॥ దు- ౩॥ జాతావలిమాలనేతాసుర బృంద సీతార్చితలోకామాతా కారుణ్య॥ దు- ౪॥ అంబా స్వస్త్రీకదంబా శ్రీశామలాంబా ముఖచంద్రబింబకామారి ॥ దు- ౫ ॥ భృంగీపరిచారికాంగీ శివరామలింగ దాయాంతరంగీ సరిలేని ॥

దు- ౬॥ మారీదక్షకుమారీ మోహాధికారీ యర్ధశరీరీ మహిమా సురారినీకు ॥ దు- ౭ ॥ కాశీపట్టాణవాసీ వోనమాలువ్రాసి విన తూలుజేసీనటువంటి॥ దు- ౮॥ వింటీనీకీతిగంటీ ధరలోనీవంటీ కటాక్షీ లేదంటి యెన్నికశేయ ॥ దు- ౯ ॥ యువతీ శివగంగసవతీ వోహైమవతీ గిరిజాపారువతీ బెజవాడ॥ దు- ౧౦॥ వేడీతీ యద్దనపూడీ సుబ్బారాయుడీకోరి కాలీడేర్చిటితల్లి॥ దు- ౧౧॥ సరి.

ఆనందభైరవిరాగం - ఏకతాళం.

శ్రీరామచంద్రునకు సింధుగంభీరునకు క్షీరాబ్ధిశయనునకు సీతపతికీ కారుణ్యమూర్తికిని కంజాక్షునకు నాదినారాయణున కాదికారణునకు జయమంగళం నిత్యశుభమంగళం ॥ ౧ ॥ వేదాద్రివాసునకు వేదస్వరూపునకు సాధుజనపోషునకు సత్కీర్తికీవాదభేదములేని వైకుంఠవాసునకు మాధవాఖ్యుడు రాజమాన్యునకునూ॥ జ- ౨॥ నందివాడను పట్నమందు నివసించున్న సుందరాంగుడు శంభువందితునకూ వందిమాగధులచే వందింపబడుచున్న నందనందనుడైన నారయ్యకూ॥ జ- ౩॥ వేదండరక్షునకు కోదండరామునకు పూదండహారునకు భూతపతికీ - నాదండనేయుండు నాగరాజులకెల్ల నాధుండుయగునట్టి నాతండ్రికీ ॥ జ- ౪ ॥ సుమశరునిజనకునకు సుకృతస్వరూపునకు శమదమాలంకార శాశ్వితునకు సుమతియద్దనపూడి సుబ్బరాయదాసునకు సమబుద్ధిదయశేయు సరసునకునూ ॥ జయమంగళం నిత్యశుభమంగళం ॥

ఆనందభైరవిరాగం - ఏకతాళం.

ఆనందయీశునకు అమిత్రప్రకాశునకు సూనశరశత్రు

నకు - సుగుణునకునూ దానవాంతకుడయిన దాశరథిమిత్రు
నకు దీనజనపోషునకు ధీరమతికి జయమంగళం నిత్యశుభమంగ
ళం॥ అ- ౧॥ నందివాడనుపట్నమందు నివసించున్న నందివాహ
నుడైన నాతండ్రికీ సందుగొందులు లేక సర్వంబుదానయై బృం
దనాథునిగూల్చు భూతపతికీ॥ జ॥ ౨॥ గంగాధరేశునకు గౌరీక
ళ్యాణునకు భృంగిశేవకుడైన లింగయ్యకూ సంగీతసాహిత్య స
ర్వాధికారునకు సంగమేశ్వరుడైన సరసునకునూ॥ జ- 3॥ భూ
తభావనుడైన భుజగేంద్రహారునకు శ్వేతస్వరూపునకు శశిమౌ
ళికీ - వాతాత్మజునిచేత వందింపబడుచున్న భూతనాయకుడైన
భూపతికినీ॥ జ- ౪॥ కమలనాభునిచేత కమలగర్భునిచేత కమల
వాసినిచేత గౌరిచేతా _ సుమతియుద్దనపూడి సుబ్బరాయునిచేత
అమితపూజలుగొనే హరునకిపుడూ ॥జయమంగళం॥ ౫- సరి.

తలుపుదగ్గరపాట.

నాదనామక్రియరాగం - ఆదితాళం.

శ్రీకైలాసనివాసుడనే యరవాకిలికొచ్చితినారీ కావా
టముదియ్యవె గౌరీ॥ ౧ ॥ కైలాసంబునకాపురమైతే కారుబా
రులేమోయీ నీపేరుదెల్పగదవోయీ ॥ ౨ ॥ పేరులనేకములు
న్నవి నీకేపేరుజెప్పవలెభామా _ నీకోరికదెల్పుములేమా ॥3॥
సర్వగాత్రముకుశిరముముఖ్యమను సామెతలెరుగవదేమీ దొ
రసానిని నాతోయేమీ ॥ ౪ ॥ దొరసానివియూ లెరిగినేను నీ
కొరకువచ్చితినిభామా - నేదొరలకుదొరనేలేమా ॥ ౫ ॥ వే
ల్పులరాయుడవైతే ముక్కెదవేరుశేయబోకోయీ - యీ

తారుమారు లేమోయీ ॥ ౬ ॥ మారహరుండను మందయాన నిను కోరివచ్చితిః భామా. నాకోరికదీర్చుమి లేమా॥ ౭॥ అంగజా [illegible] శివముః [illegible] నాక [illegible] కే మోయీ ॥ ౮ ॥ గంగాధరుడను నిజమువమాట యదికాదనినే టికిభామా - నీసంగతిమాకే లేమా ॥ ౯ ॥ సంగతికొచ్చినవాడవు మూలమెరుంగజెప్పిరావోయీ - నీకంగనలికనేలోయీ ॥ ౧౦ ॥ అంగనమూలమెరుంగజెప్పితిని ఆదికాలముందేనూ - అవిలయిదువర్ణములేనూ ॥ ౧౧ ॥ అయిదువర్ణములగలవాడవు నీకధికారంబేమోయీ - శివఆనతిచ్చిరావోయీ ॥ ౧౨ ॥ మురాంతకుని నాశరంబు జేసిన పురాతకుడనేభామా - నీకువరంబులిచ్చెద లేమా ॥ ౧౩ ॥ వరంబులిచ్చేవారనగానే వలపురారుపోవోయీ - నిబ్బరంబు లేదేమోయీ ॥ ౧౪ ॥ నిబ్బరంబుగల మాటలివన్నియు నీరజాక్షి శర్వాణీ తబ్బిబ్బు లేలగీర్వాణీ ॥౧౫॥ తబ్బిబ్బులుగాకుంటె నీవు వలె తహ తహ బడనేలోయీ - నీకబ్బినానుపోవోయీ ॥ ౧౬ ॥ ధరలో యద్దనపూడి సుబ్బరాయదాసు నేలనలెభామా - శాంభానువేమే లేమా ॥ ౧౭ ॥ దాసపోషకుడవౌదువు నీవాదాసుని విడనాడేవా నిబాసలు విడనాడేవా ॥ ౧౮ ॥ సరి.

సీ॥ శ్రీవత్సగోత్రుండు సింధుగంభీరుండు రాజమాన్యుడు రాజపూజితుండు । వసుధ నెద్దనపూడి వంశాబ్ధిసోముండు శరభనామాఖ్యునివరసుతుండు । గుర్రాజు కొమరుండు కర్త్రినెచ్చెలనంగ నామంబువర్తిల్లె నాగరాజు । గారి సత్పుత్రుండక

మలాంతుభక్తుండ సుబ్బరాయాఖ్యుండ సుకవిహితుడ । నైన
కరివేల్పు పేర నేనంకితముగ । సీసనవరత్న పద్యముల్ జేసినాను ।
జూచునీప్రేమ ననునందివాడధాను । ఫండరణాభీను దివ్యకోదం
డరామా ॥

శివరామకీర్తనలు సంపూర్ణము.